# నల్ల చట్టాలను అడ్డుకుందాం !

క్సలైట్ ఉద్యమాన్ని ఎదుర్కోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాదించిన బిల్లు పునఃపరిశీలన కోసం వాయిదా పడింది. అయితే తుదిరూపంలో అనేక అభ్యంతరకరమైన అంశాలు మిగిలి యని మేము అనుమానిస్తున్నాము. అంతేకాకుండా, ఈ బిల్లు న్న ఆలోచనలు చంద్రబాబు ప్రభుత్వం వైఖరినీ, అవగాహనను ం చేస్తాయి కాబట్టి వాటిని విమర్శించడం అవసరం.

ఇప్పటికీ, భారతదేశంలో (స్వాతంత్ర్యానికి పూర్వము, ఆ తరువాత) త్వము తీసుకొచ్చిన అన్ని ఆ ప్రజాస్వామిక చట్టాల కలయికగా బిల్లును వర్ణించవచ్చు. టాడా, కల్లోలిత ప్రాంతాల చట్టం, నాసా, , రాజద్రోహకరమైన కార్యకలాపాల నిరోధక అణచివేత మొదలయిన లలోని అణచివేత స్వభావం గల అంశాలన్నీ ఇందులో ఉన్నాయి. తోపాటు 'నోటిఫైడ్ వ్యక్తి' అనే అభ్యంతరకరమైన భావన ద్వారా ప్రభుత్వం తన సొంత అణచివేత లక్షణాన్ని జతచేయనుంది. ఈ ఫైడ్ వ్యక్తికి ఏ ప్రజాస్వామిక హక్కులూ ఉండవు. అతనిని సులు నిత్యం వెంటాడుతూ ఉంటారు. అతనిని ఎప్పుడయినా పారేయవచ్చు. అతనొక 'ఔట్‌లా(Outlaw) అవుతాడు.

పాదిత బిల్లులోని అణచివేత అంశాలకు మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వం పాలనలో బ్రిటిష్ వాళ్లు చేసిన కొన్ని చట్టాలను ఉదహరించింది. , నాటిక ప్రదర్శనల చట్టం(1876) రాజద్రోహకర సమావేశాల ద చట్టం (1911), క్రిమినల్‌లా సవరణ చట్టం (1932). అయితే చట్టాలన్నీ స్వాతంత్ర్య పోరాటాన్ని అణచటానికి బ్రిటీష్ పాలకులు చేసినవని గుర్తుకుచేసుకోవడం అవసరం. హరణకు, 1932 నాటి క్రిమినల్ లా సవరణ చట్టాన్ని ప్రవేశపెడుతూ టి బ్రిటిష్ పాలకులు దానికి గల కారణాన్ని ఈ విధంగా రించారు.

**'శాసనోల్లంఘన ఉద్యమం కారణంగా**
**క్రిమినల్ లాకు కొన్ని అదనపు చేర్పులు**
**చేయవలసిన అవసరం వచ్చింది.**
**గవర్నర్ జనరల్ కొన్ని చట్టాలు,**
**జారీచేసారు....అయినప్పటికి**
**ఉద్యమకారులు ప్రభుత్వాన్ని**
**స్తంభింపచేసి, చట్ట**
**బద్ధంగా బతుకుతున్న పౌరులను**
**ఒత్తిడికి గురిచేసే ప్రయత్నాలు**
**మానుకోవడం లేదు.**

భారత రాజ్యాంగంలోని అధికరణం 51-ఎ ప్రకారం జాతీ ద్యమానికి ప్రేరణ ఇచ్చిన విలువలను ఆదరించాలి. అది మన ధమిక బాధ్యతలలో ఒకటి. అందుకు భిన్నంగా, మన రాష్ట్ర భుత్వం జాతీయోద్యమాన్ని అణచివేయడానికి బ్రిటిష్ వలస లకులు ప్రదర్శించిన విలువలను ఆదరించదలచుకున్నట్టు ఈ ల్లును బట్టి తెలుస్తుంది.

తిపాదిత బిల్లు లక్ష్యం స్పష్టంగానే ఉంది. పీపుల్స్‌వార్ వంటి యుధ నక్సలైట్ పార్టీలపైన, ఆ పార్టీ ప్రజా సంఘాలపైన నిషేధం ట్టిన ప్రభుత్వం అక్కడినుండి ఒకడుగు ముందుకుపోయి, నిషిద్ద సంస్థల కార్యకలాపాలకు లేక లక్ష్యాలకు సహకరించే, సహాయం చేసే, ప్రోత్సహించే, ప్రచారం చేసే వ్యక్తులకు, సంస్థలకు తన నిర్భందాన్ని విస్తరింపచేయదలచుకుంది. ఇవన్నీ చాలా అస్పష్టమైన మాటలు. వాటిని విపరీతంగా దుర్వినియోగం చేసే అవకాశం, ప్రమాదం ఉంది. ఒక్క వాక్యంలో చెప్పాలంటే తెలంగాణాలో గానీ, ఇతర నక్సలైట్ ప్రభావిత ప్రాంతాలలో గానీ ఏ ఒక్కరికీ పోలీసుల దాడినుండి రక్షణ ఉండదు. తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీల గ్రామీణ నాయకులకు సహితం పోలీసుల నుండి భద్రత ఉండదు. ఇక సామాన్య ప్రజల గురించి చెప్పనవసరం లేదు. కార్మిక, రైతాంగ, విద్యార్థి, అధ్యాపక వర్గాల ప్రజాతంత్ర కార్యాచరణ పోలీసుల దయాదాక్షిణ్యాలపైన ఆధారపడి ఉంటుంది. ఒక్క నక్సలైట్లేకాక ప్రజలందరి రాజకీయ స్వేచ్ఛ పోలీసుల దయాదాక్షిణ్యాలపైన ఆధారపడి ఉంటుంది.

**టాడా** : టాడా చట్టంలోని అనేక అంశాలు ఈ ప్రతిపాదిత బిల్లులో చేరుస్తున్నారు. రహస్యవిచారణ, పోలీస్ అధికారులకు ముద్దాయి ఇచ్చిన ఒప్పుకోలును సాక్ష్యంలో భాగంగా లెక్కించడం, కొన్ని జ్యుడీషియల్ అధికారాలను ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌లకు కట్టబెట్టడం, కొన్ని సందర్భాలలో నిర్దోషిత్వం రుజువు చేసుకునే బాధ్యత ముద్దాయి పైననే పెట్టడం మొదలయినవి ఈ అంశాలు. సరిగ్గా ఈ అంశాలే మరీ అప్రజాస్వామికంగా వున్నాయని, మైనార్టీలకు, ఆదివాసీలకు, పేదలకు వ్యతిరేకంగా దుర్వినియోగం చేయబడ్డాయని 1995లో పార్లమెంట్‌లోని అనేక రాజకీయ పార్టీలు (బిజేపిని మినహాయించి) భాదించబట్టే టాడా రద్దయిపోయింది. అణచివేత స్వభావం కలిగినవిగా అందరూ గుర్తించిన ఈ అంశాలనే తిరిగి ఈ కొత్త బిల్లు ద్వారా వెనక్కి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.అంతేగాక టాడాలోని సెక్షన్లు 3,4 నిర్వచించిన నేరాలకంటే చాలా ఎక్కువ నేరాలను ఈ అణచివేత చట్టం పరిధిలోనికి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తున్నట్లుగా స్పష్టంగా వుంది. 'ప్రకటిత ప్రాంతం' (నోటిఫైడ్ ఏరియా) లో దాదాపు ఎవరు చేసినా ఏ హింసాత్మక నేరమైన టాడాను పోలీన అణచివేత లక్షణాలున్న ఈ చట్టం పరిధిలోకి రాగలవు.

**కల్లోలిత ప్రాంతాలు** : కల్లోలిత ప్రాంతాల చట్టంలోని అత్యంత అభ్యంతరకరమైన అంశం కూడా ప్రతిపాదిత బిల్లులో ఉంది. నేరం చేయబోతున్నారని అనుమానించిన వ్యక్తిని పోలీసులు కాల్చి పారేయెచ్చుననేది ఈ అంశం. దీనిని ప్రతిపాదిత బిల్లులో చేర్చడం ద్వారా నిత్యం ఎన్‌కౌంటర్ల పేరిట జరుగుతున్న హత్యలకు 'చట్టబద్దత' కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని అర్థం అవుతుంది.

అంతేకాక, ఎవరినైనా కాల్చి చంపినందుకు కేసు కూడా లేకుండా చేయడం కోసం ఈ ప్రతిపాదిత బిల్లు పోలీసులకు పూర్తి రక్షణ ఇవ్వాలని చూస్తుంది. ఇప్పటికే క్రిమినల్ ప్రొసిజర్ కోడ్ (సి.ఆర్.పి.సి.) సెక్షన్ 197లోని సాక్ష్యం రక్షణ అన్యాయమని దాన్ని తోలగించాలని పౌరహక్కుల సంఘాలు ఆందోళన చేస్తుండగా, ఈ బిల్లు పూర్తి రక్షణ కల్పించాలని చూస్తుంది.

నేర విచారణ నుండి రక్షణే కాదు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేకుండా న్యాయస్థానాలు పోలీసులపైన ఎటువంటి ఎంక్వైరీ చేపట్టడానికి వీలులేదని ఆంక్షపెట్టే ప్రయత్నం కూడా ఈ చట్టంలో ఉంది.

**ప్రకటిత వ్యక్తి (నోటిఫైడ్ పర్సన్)** : 'ప్రకటిత ప్రాంతాలు' అనే భావన నిర్భంధ చట్టాలకు కొత్తకాదు కాని, వ్యక్తులను ప్రకటిత వ్యక్తులుగా చూపించే 'ఆర్డర్ జారీ చేసి వారి పౌరహక్కులను తొలగించే ఆలోచన' భారత రాజ్యాంగం ఉనికిలోకి వచ్చిన తర్వాత ఏ చట్టం ఇప్పటి వరకు చేయలేదు. ఇది మన రాష్ట్ర ప్రభుత్వానికి లేకా రాష్ట్ర పోలీస్ యంత్రాంగానికి వచ్చిన దుర్మార్గమైన ఆలోచన. నిషిద్ధ సంస్థల సభ్యులనే కాక వారి కార్యకలాపాలకు సహాకారం, ప్రోత్సాహం, ప్రచారం వగైరా యిచ్చే వారినెవరినైనా పోలీసుల సలహా మేరకు ప్రకటిత వ్యక్తులుగా జిల్లా కలెక్టర్ నోటిపై చేయవచ్చు. ఆ వ్యక్తి భావ ప్రకటన స్వేచ్ఛను, సమావేశ హక్కును, సంఘాలలో సభ్యత్వం పొందే హక్కులను,స్వేచ్ఛగా సంచరించే హక్కులను కూడా కోల్పోతారు. ఎందుకంటే 'ప్రకటిత వ్యక్తుల'ను అరెస్టు చేసే క్రమంలో(వారు నిరాయిదులైనప్పటికీ) కాల్పులు జరుపవచ్చునని ప్రతిపాదిత బిల్లు అంటుంది. అతనిని తన స్వస్థలం నుండి బహిష్కరించవచ్చును. తాను ఎప్పుడు ఎక్కడికి పోతున్నది పోలీసులకు తెలియ జేయాల్సివుంటుంది .ఒక్కమాటలో చెప్పాలంటే ఈ ప్రకటిత వ్యక్తి చట్టం నుండి వెలివేయబడిన "ఔట్‌లా" (Outlaw). దీనికి భారత రాజ్యాంగంలో తావులేదు. చ్టటం అందరికి సమాన సంరక్షణ కల్పించాలని, ప్రాథమిక హక్కులు అందరికి వర్తిస్తాయని భారత రాజ్యాంగం అంటుంది. రాజ్యంగంలో తావులేని ఈ భూతాన్ని చంద్రబాబు ప్రభుత్వం సృష్టించబోతున్నది.

**ప్రజాస్వామ్య హక్కులపైన అణచివేత** :

నిషిద్ద సంస్థల కార్యకలాపాలను ప్రోత్సహించే, లేక సమర్థించే, లేక ప్రచారం చేసే (వగైరా) చర్యలను అరికట్టడం అనే పేరుమీద ప్రతిపాదిత బిల్లు ప్రజల సమావేశ స్వేచ్ఛపైన, భావ ప్రకటనా స్వేచ్ఛపైన, ప్రచురణ హక్కుపైన నిషేధం పెట్టే అధికారం జిల్లా కలెక్టర్‌కుఇస్తుంది. బహిరంగ సభలే కాదు, ప్రైవేటు సమావేశాలను కూడా నిషేదించవచ్చునంటూ ప్రజల ప్రజాస్వామ్య రాజకీయ హక్కులను పోలీసుల దయాదాక్షిణ్యాలపైన ఆధారపడి వుండబోతాయి. చివరికి వార్తా పత్రికలలో సహితం పోలీసులు దైనినైతే హింసను ప్రేరేపించే వార్తలుగా బావిస్తారో వాటిని ప్రచురించకుండా నిషేధించే అధికారం ఈ ప్రతిపాదిత బిల్లులో వుంది. ఇదంతా ప్రజల ప్రజాస్వామిక, భావ ప్రకటనా స్వేచ్ఛలపైన తీవ్రమైన దాడి. దీనినందరూ ప్రతిఘటించాలి.

ప్రతిపాదిత బిల్లును ప్రభుత్వం వదులుకోవలసిందిగా డిమాండ్ చేయాలని రాష్ట్ర ప్రజానీకాన్ని మేం కోరుతున్నాం. నక్సలైట్ల హింస గురించి మనకున్న అభిప్రాయాలను దీనితోముడిపెట్టడం తగదు. భారతపౌరులుగా మన ప్రజాస్వామిక హక్కులకు సంబంధించిన సమస్య యిది. నక్సలైటు ఉద్యమం మాటకొస్తే అది ప్రజాస్వామిక పునాదివున్న రాజకీయ ఉద్యమం అని, హింస దానిలో ఒక అంశం మాత్రమేనని మేం మొదటి నుండి అంటున్నాం. నేర సంస్కృతికి ఆ హింసకు సంబంధించిన మేరకు మాత్రమే ప్రమేయం ఉండాలి. అది కూడా రాజ్యాంగ ప్రాథమిక హక్కులకు, సహజన్యాయ సూత్రాలకు లోబడి వుండాలి. ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నమేమిటంటే మొత్తంగా నక్సలైట్‌ఉద్యమం మీదికి, రాజకీయాలమీదికి నేరస్మృతి కబంధ హస్తాలను విస్తరింపజేయడం. అది అనివార్యంగా నేరస్మృతిని దిగజార్చి, మరింత కఠినంగా, నిర్భంధ పూరితంగా తయారు చేస్తుంది. తెలంగాణా తదితర నక్సలైట్ ప్రభావిత ప్రాంతాల ప్రజల పౌర ప్రజాస్వామ్య హక్కులకు పెద్ద విఘాతంగా మారుస్తుంది.

**ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం**